# *లయ సంస్థ వారి మెరుగు పరిచిన సరళా పొయ్యిల కార్యక్రమం*

లయ సంస్థ నిర్వహిస్తున్న అనేక కార్యక్రమలో  సరళా పొయ్యిల కార్యక్రమ ఒకటి. దీనిలో భాగంగా ఈ సరళా పొయ్యిల నిర్మాణం మరియు వాటి పని తీరు గురించి కొన్ని విషయాలు  తెలుసుకుందాం.

## *సరళా పొయ్యి అంటే :*

మనం ఎప్పటి నుండో వాడుతున్న అంతగా సాంద్రతలేని సంప్రదాయబద్దమైన పొయ్యిలకు కొన్ని మార్పులు చేయడమే ఈ సరళా పొయ్యిల కార్యక్రమంలో ముఖ్య విషయం. కర్రలు తక్కువ మోతాదులో కాలేటట్లు చూడటం మరియు పొయ్యి నుండి వచ్చే పొగను ఒక గొట్టం ద్వారా బయటకు పోయేటట్లు చేయడం ఈ మార్పులు. దీని ద్వారా ఆడవాళ్ళ ఆరోగ్యాన్ని, అలాగే అడివిని  కాపాడడం ముఖ్య వుద్దేశం.

## *సరళా పొయ్యిలు నిర్మాణంలో లయ సంస్థ చేసిన కృషి :*

ఈ సరళా పొయ్యిల కార్యక్రమాన్ని సంస్థ, 2012 వ సం.లో  మొదలు పెట్టింది. దీనిలో భాగంగా వాడకందారులకు సంస్థ ఒక సమావేశాన్ని నిర్వహించింది. ఈ మీటింగుకు 3 మండలాల (హుకుంపేట, పాడేరు, పెదబయలు) నుండి సుమారు 200 మంది హాజరయ్యారు. వారందరి అభిప్రాయలతో పాటు ఈ 3 మండలాల్లో ఒక సర్వే చేసి సుమారు 4000 కుటుంబాల దగ్గర నుండి ఈ సరళా పొయ్యిల నిర్మాణానికి అంగీకారం పత్రం తీసుకోవటం  జరిగింది.

ఇదే సంవత్సరం(2012) ఆగష్టు నెలలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రతీ మండలలో ఒక్కొక్క పంచాయతీ ప్రతీ పంచాయతీలో ఒక్కొక గ్రామం, ప్రతీ గ్రామంలో రెండు  కుటుంబాలను ఎంపిక చేసి ఈ పొయ్యిలు నిర్మించటం జరిగింది. వీటి నిర్మాణం కొరకు 30 మంది కార్యకర్తలను ఎన్నుకొని వారికి దీనిలో నిపుణులచే  అవసరమైన ట్రెనింగును ఇప్పించటం జరిగింది. ఈ కార్యకర్తలనే  మాస్టర్ ట్రెనెర్స్ గా వ్యవహరించడం జరిగింది.

మొదట ఈ పొయ్యిలు నిర్మాణ విషయంలో  కమ్యూనిటి నుండి సహకారం  వుండేది కాదు. దాని కొరకు గ్రామాలలో మీటింగులు నిర్వహించి, ఈ పొయ్యిల యొక్క ప్రాముఖ్యతను, ప్రయోజనాలను వివరించడం ద్వారా ఈ ఇబ్బందిని అధిగమించి, ఒక సంవత్సరంలో ఈ మూడు మండలాల  మీద సుమారుగా 4000 పొయ్యిలను విజయవంతంగా నిర్మించడం జరిగింది. ప్రస్తుతం (2016 సం. నాటికి)  సుమారుగా 6500 పొయ్యిలు నిర్మించడమైంది.

పొయ్యిలను నిర్మించడమే కాకుండా, గ్రామస్తులు వాటిని వాడుతున్నారా లేదా? అన్న  విషయాన్ని ఎప్పటి కప్పుడు  తనిఖీ చేస్తూ, ఆ డేటాను (సమాచారం) ఈ పొయ్యిల కొరకు ప్రత్యేకించి రూపొందించబడిన సాఫ్ట్-వేర్ లో పొందు పరచటం జరిగుతుంది.  దీనికి సంబందించిన సమాచారంపై గ్రామాలలో పని చేస్తున్న కార్యకర్తలు ప్రతి నెల రివ్యూస్ నిర్వహించటం జరుగుతుంది. ఆ మీటింగులలో ఈవిధంగా ఈ 6500 పొయ్యిల సమాచారాన్ని తీసుకోవటం

వలన ఇబ్బందులు ఏమైనా వస్తే కార్యకర్తలు సులువుగా తెలుసుకోవడానికి, కార్యకర్తలు ఇచ్చిన సమాచారం ద్వారా లయ సంస్థలో పనిచేస్తున్న ఇద్దరు ఫీల్డ్ కో-ఆర్డినేటర్స్ గ్రామలకు వెళ్ళి చెక్ చెయ్యటానికి వీలవుతుంది.

## *ఈ సరళా పొయ్యిలకు సంబందించి ఫీల్డ్ కోర్డినేటర్స్ అనుభవం:*

నా పేరు డి. లోవరాజు, నేను గత 7 సం.లు గా లయ సంస్థలో పనిచేస్తున్నాను. ఈ సరళా పొయ్యిల గురించి నా అనుభవం ఏమిటంటే - 2010 సం. ప్రాజెక్టు మొదలు పెట్టక ముందు గ్రామాలలో కొన్ని కుటుంబాలను తీసుకొని వారికి కిచెన్ టెస్ట్ చెయ్యడం జరిగింది. కిచెన్ టెస్ట్ అంటే సంప్రదాయ పొయ్యికి మరియు సరళా పొయ్యికి మద్య వ్యత్యాసం తెలుసుకోవడానికి చేసే పరీక్ష. వంట చేసేటప్పుడు ఈ సరళా పొయ్యికి ఎంత మొత్తంలో కర్రల (వంట చెరుకు) ను వాడుతున్నారు? సంప్రదాయం పొయ్యికి ఎంత మొత్తంలో వంట చెరుకును వాడుతున్నారు? అన్న తేడాను కొన్ని పరికరాలను వాడి తెలుసుకోవడం జరిగింది. అలాగే వంట చెయ్యడానికి పట్టే సమయంలో ఎంత తేడా వుందో కూడా తెలుసుకొనడం జరిగింది. పొయ్యిల పని తీరును గమనించిన కమ్యూనిటి నుండి వీటికి ఎటువంటి ఆధరణ వస్తుందో ఎప్పటికప్పుడు పై స్థాయి వారికి వివరింస్తూ, వారు ఇచ్చిన సూచనలు పాటిస్తూ మేము కొంత అనుభవం గడించ గలిగాము. దాంతోనే 2012 సం.లో ఈ సరళా పొయ్యిల కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగింది . మొదట్లో పొయ్యిల నిర్మాణ సమయంలో గ్రామస్తుల నుండి ఏమాత్రం సహకారం ఉండేది కాదు. ఈ సమస్య పరిష్కారం కొరకు ఎటువంటి పద్ధతి పాటించాలి, ఎలా చెయ్యాలి, మాకు ఇచ్చిన 4000 పొయ్యిల టార్గెట్ ను ఈ ఒక సంవత్సరంలో ఎలా పూర్తి చెయ్యాలి అన్న విషయాలు మాకు చాలా ఇబ్బందిని కలిగించాయి. తరువాత గ్రామ స్థాయిల్లో మీటింగ్స్ నిర్వహించి పొయ్యిల ఉపయోగాలను గ్రామస్తులకు బాగా వివరించడంతో గ్రామస్తుల నుండి కొంత సహకారం దొరికింది. దాని ద్వారా పొయ్యిలు నిర్మాణం కొంత సులువుగా జరిగేది. మొదట్లో కొంతమంది కార్యకర్తలు వివిధ కారణాల వలన సంస్థలో పని చెయ్యడం మానివెయ్యడం తరచూ జరిగేది. తిరిగి కొత్త కార్యకర్తలకు ట్రైనింగ్ ఇచ్చుకోవడం అన్నది చాలా కష్టంగా మారేది. ఎలాగోలా కొంత శ్రమ పడి ఒక సంవత్సరంలో ఈ 4000 పొయ్యిలు నిర్మించడం జరిగింది. అయితే, పొయ్యిలు నిర్మించిన తరువాత కూడా కొందరు ఈ సరళా పొయ్యిలు వాడటం మానేసేవారు. అలాంటి కుటుంబాలను గుర్తించి, వారికి వీటి ఉపయోగాల గురించే పదేపదే చెప్పడం ద్వారా కొంత మార్పు అన్నది వచ్చింది.

ఈ అనుభవం నాకు చాలా వరకు వుపయోగపడింది. ఇప్పుడు (2015) ఒక్క సంవత్సరంలోనే సుమారు 2000 పొయ్యిలు నిర్మించగలగడమే కాకుండా ఈ 2000 కుటుంబాలు ఈ సరళా పొయ్యిల మీదనే వంట చేసుకొనేటట్లు కూడా చేయగలిగాము. అలాగే నేడు చాలా పంచాయతీల నుండి ప్రజలు ఈ సరళా పొయ్యిలు తమకు కూడా కావాలని అడుగుతున్నారు. ఈ పొయ్యిలు నిర్మించిన తరువాత వాటి పని తీరు/సామర్ధ్యం ( efficiency) గురించి తెలుసుకొనే వాటర్ బాయిలింగ్ టెస్ట్ ల కొరకు మూడు పొయ్యిలు తీసుకొని వరుసగా 2012, 2013, 2014, 2015 సంవత్సరాలలో పరీక్షలు చెయ్యడం కూడా జరిగింది.

### *ఒక విజయ గాధ (Success story):*

**లయ సంస్థ** నిర్మించిన ఈ సరళా పొయ్యిల గురించి గ్రామస్తుల మాటలలో ఇప్పుడు తెలుసుకుందాం.

**పేరు:** తుర్రే కాసులమ్మ, పొయ్యి ఐ.డి 1256;
(పొయ్యి/లు కలిగిన ప్రతి ఒక్క కుటుంబానికి ఒక ఐడెంటిటీ నెంబర్ /ఐ.డి. కేటాయించబడుతుంది)

"నాది మట్టుజోరు గ్రామం, హుకుంపేట మండలం. ఈ లయ సంస్థ ఇచ్చిన గొట్టం పొయ్యి(సరళా పొయ్యి) పైనే గత నాలుగు సంవత్సరాలుగా మేము వంట వండుకొని, తింతున్నాం. ఈ పొయ్యి మీద వంట చేసేటప్పుడు పొగ మొత్తం గొట్టం నుంచి బయటకు వెళ్లిపోతుంది, దాని వలన కళ్ళు మండవు. అంతే కాకుండా వంటకు కొంచం పుల్లలు వుంటే చాలు, వంట కూడా తొందరగా అయిపోతుంది. అందువల్ల పొలం పనులకు, ఇతర పనులకు మాకు ఇప్పుడు చాలా ఎక్కువ సమయం దొరుకుతుంది. కర్రలకు కొండకు వెళ్లవలసిన అవసరం లేకుండా చుట్టుపక్కల దొరికే చిన్నచిన్న పుల్లలతో కూడా ఇప్పుడు వంట చేసుకోవచ్చు. ఇప్పుడు నా ఆరోగ్యం కూడా కొంచం బాగునట్టు గా నాకు అనిపిస్తుంది, అంతే కాకుండా వంట చేసే గిన్నెలకు ఎక్కువ పొగ పట్టడంలేదు, అందువల్ల చాలా సులువుగా శుభ్రం చేసుకోవచ్చు. వంట తొందరగా అవటం వలన సరైన సమయానికి నేను మా పిల్లను స్కూల్ కి పంపించ గలుగుతున్నాను. ఈ పొయ్యిని నాకు ఇచ్చిన లయ సంస్థ వారికి నమస్కారాలు తెలుపుకొంటున్నాను."

ఇతర దేశాలు నుండి పరిశోధన(రీసెర్చ్) కొరకు వచ్చిన స్టూడెంట్స్ మరియు ఇతర వ్యక్తులు అనేక మంది ఈ పొయ్యిలు పని తీరు చూసి మెచ్చుకోవటం జరిగింది. లయ సంస్థ చేపట్టిన ఈ కార్యక్రమం, 6500 కుటుంబాల ఆరోగ్యం, శ్రమ మరియు అడివిని కాపాడుతున్నందువల్ల దీన్ని అబినదించవలసిన అవసరం ఎంతైనా వుంది.

ఇట్లు,
డి. లోవ రాజు,
లయ-సంస్థ